



## ఆన్ లైన్ కష్టాలు..

# తీరేది ఎన్నడు..?!

### నూతన ప్రభుత్వం అన్నా ఆన్ లైన్ కష్టాలనుండి గట్టేక్కించేనా?!

### కొత్త ప్రభుత్వం మీదే కోటి ఆశలు

**చీరాల, జూలై 10,పెన్ పవర్ :**

గత ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ ల శాఖలో, ఆప్డే షన్ వలన మీసేవలో ఈసిలు, నకలులు ఇతర సర్వీసులు, ఇప్పటికీ కూడా అందుబాటులో కి రాలేదు.అన్ని శాఖల ఆన్ లై న్ సర్వర్స్ ఆప్డేషన్ వలన, రిజి స్ట్రేషన్ అయిన పత్రాలలో సర్వే నంబర్ ఒకటి ఉంటే,

తరువాయి 4లో..

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । నెల్లూరు

# కార్యకర్తల జోలికొస్తే వదిలిపెట్టను

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

మండలంలోని మాచవరం గ్రామంలో టిడిపి కార్యకర్త తన్నీరు అయ్యులురెడ్డిపై వైసీపీ నేతలు దాడి చేసి గాయపరిచారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం హాస్పిటల్ కి వెళ్లి అయ్యులురెడ్డిని పరామర్శించారు. గొడవకు జరిగిన కారణాలు తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆయన వెంట గ్రామ పార్టీ నాయకులు చిరంజీవిరెడ్డి, మహేంద్ర ఉన్నారు.అలాగే పామూరు రోడ్డు లోని ఫంక్షన్ హాల్ వద్ద ఆటో ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బడేవారిపాలెం, శాఖవరం గ్రామాలకు చెందిన మహిళలను కూడా ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శించారు. బాధితులకు ట్రీట్మెంట్ సరిగా అందించాలని డాక్టర్లకు సూచించారు.

### పట్టిసీమ ఎత్తిపోతల

# పథకం రైతులకు వరం

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 10**



పట్టిసీమ ఎత్తిపోతల పథకం రైతులకు వరం లాంటిదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు.బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం రైతులకు సకాలంలో నీరందించకుండా పలు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో పట్టిసీమ నుండి గోదావరి నీటిని కృష్ణానదికి మళ్ళించటం రైతన్నలకు ఎంతో ఉపయోగమన్నారు. కృష్ణ తూర్పు,పశ్చిమ కాలువల ద్వారా సాగునీరు,జిల్లా వాసులకు తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల ద్వారా తూర్పు డెల్టాలో 7 లక్షల ఎకరాలకుపైగా సాగునీరు అందుతుందన్నారు. పశ్చిమ డెల్టా కింద సుమారు 6 లక్షల య కరాలకు సాగునీరు అందుతుందని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా గుంటూరు,బాపట్ల, ప్రకాశం జిల్లాలలోని 21 మండలాలకు తాగునీరు కూడా అందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం జే శారు.వైసిపి ప్రభుత్వం హయాంలో గడచిన రబి సీజన్లో సాగునీరు అందక సాగుచేసిన మొక్కజొన్న,జొన్న పైర్లు ఎండిపోయి రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోయారన్నారు.కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రైతులు కష్టాలు పడవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి విషయాన్ని ముందు చూపుతో గమనించి ప్రజలు మరియు రైతుల అవసరాలను గుర్తెరిగి పాలన చేయడం మన అదృష్టమన్నారు.

**నాగార్జున యాదవ్ పై చర్యలు తీసుకోవాలి...:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనుమల నాగార్జున యాదవ్ పై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అనురాధ కోరారు.



## పెన్ పవర్ కథనానికి స్పందించిన విద్యార్థి సంఘం ఆర్.ఎస్.యు. నాయకులు..

### అధికారులు జోక్యం చేసుకోకపోతే విద్యార్థుల జీవితాలు వ్యర్థమైన బ్రతుకులు అవుతాయన్న ఆర్. ఎస్.యు..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

మంగళవారం పెన్ పవర్ లో ప్రచురించిన

తరువాయి 4లో..



త్రిబుల్ ఐటీలో అధికారుల నిర్లక్ష్య వైఖరి..

కేర్ టేకర్స్ పర్యవేక్షణా లోపం..
ఎక్కడ చూసినా సిగరెట్
ప్యాకెట్లు,మద్యం బాటిల్లు దర్శనం..
కొత్తగా ఔటింగులకు పర్మిషన్..
చెడు వ్యసనాలకు బానిసలు
అవుతున్న విద్యార్థులు..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై 9

భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో

తరువాయి 4లో..

## టిఆర్ఆర్ లో చేరే ప్రతి విద్యార్థికి

# 2000 రూపాయల ఫీజు ఉచితం




**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు 2024 - 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కొనసాగించేందుకు కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2,000 కళాశాల ఫీజు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఇతర సిబ్బంది చెల్లించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని కందుకూరు మరియు పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. టి ఆర్ ఆర్

తరువాయి 4లో..



### రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు

# జీతాలు పెంచాలి

### - సిఐటియూ డిమాండ్

### తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

### డీటీ కి వినతిపత్రం అందజేత

**గుడ్లూరు, పెన్‌పవర్, జూలై 10**

ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు, జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ అఖిలభారత పిలుపుమేరకు జూలై 10వ తేదీన డిమాండ్స్ డే పాటించమని పిలుపునిచ్చింది. అందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ మరియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలంటే, కేంద్ర బడ్జెట్లో 50వేల కోట్ల రూపాయలు కేటాయించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులకు గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. చావు తప్పి కన్ను లొట్టబోయిన సామెతగా మూడవసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కార్మికులకు ద్రోహం చేసే నాలుగు లేబర్ కోర్టులు జీవో తీసుకువచ్చిందని ఆయన మండిపడ్డారు. దీనిని ఇప్పుడు అమలు చేయడం కోసం పూనుకుంటుందన్నారు. నాలుగు లేబర్ చట్టాలనును అమలు చేసినట్లయితే

తరువాయి 4లో..

### డెంగ్యూ కేసులు ప్రబలకుండా ముందు

# జాగ్రత్తలు తీసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

ఒంగోలులోని ప్రకాశం భవన్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎ.తమీమ్ అన్సారీయా ఆధ్వర్యములో బుధవారం డెంగ్యూ మాసోత్సవం పై వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సమావేశములో ముఖ్యముగా జిల్లా వైద్యారోగ్యశాఖ ఇతర వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సహాయ సహకారాలతో జిల్లాలో ఎక్కడ డెంగ్యూ కేసులు ప్రబల కుండా ముందు జాగత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పనిచేస్తున్న వారందరూ ఎ.యన్.యమ్ లు



విధిగా వారికీ కేటాయించిన గృహములను సందర్శించి జ్వరముతో బాధ పడుచున్న వారి వివరములను నమోదు చేసి వెంటనే ప్రతిరోజు పై అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎక్కడ అయినను డెంగ్యూ కేసు నమోదు అయినట్లు అయితే వేంటనే చికిత్య అందచేసి చుట్టు పక్కల గృహములలో వ్యాధి ప్రబల కుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించినారు. ఇకపై

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

## ఆన్ లైన్ కష్టాలు..

# తీరేది ఎన్నడు..?!

ఆటో సబ్ డివిజన్ వలన, మీ భూమి పో ర్టర్లో కొత్తగా ఏర్పడిన సబ్ డివి జన్ నంబర్ కనబడుతోంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో, సర్వే నంబర్ ఒకటి ఉంటే, సబ్ డివిజన్ ఆన్ లైన్ లో, కొత్త పా ర్టిషన్ నంబర్ తో కనబడుతుం ది. ల్యాండ్ కన్వర్షన్ చేసుకోబ డ్డ భూములు, ఆర్డీఓ నుండి ధ్రువీకరణ పత్రం పొందినా, భూమి స్వభావం వ్యవసాయ భూమిగా ఉండడం వలన, బ్యాంకు వారు రుణం మంజూ రు చేసేందుకు నిరాకరిస్తున్నా రు.రీసర్వే చేయబడ్డ గ్రామాల్లో, రిజిస్ట్రేషన్ జరిగి ఉన్నా గాని, ఆన్ లైన్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది.ఈ సమస్య లన్నీ ఎప్పుడు తీరుతాయోన ని, నూతనంగా ఏర్పడిన కూట మి ప్రభుత్వం అన్నా, తమ ఆన్ లైన్ కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తూ, కొత్త ప్రభుత్వం మీద కోటి ఆశలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదురు చూసున్నారు.

## పెన్ పవర్ కథనానికి స్పందించిన విద్యార్థి సంఘం ఆర్.ఎస్.యు. నాయకులు..

"త్రిబుల్ ఐటీ లో అధికారుల నిర్లక్ష్య వైఖరి" అనే కథనాన్ని పై విద్యార్థి సంఘం ఆర్ ఎస్ యు నాయకులు స్పందించారు.త్రిబుల్ ఐటీ లో అధికారులు జోక్యం చేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని రివల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈదురుపల్లి నాగరాజు డిమాండ్ చేశారు.టెక్ కేర్ పర్యవేక్షణ లోపం వలన కళాశాల ఆవరణంలో ఎక్కడ చూసినా సిగరెట్ ప్యాకెట్స్, మద్యం బాటిల్స్ దర్శనం ఇస్తున్నాయని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న విద్యార్థుల జీవితాలు కాపాడాలని కోరారు.దీనిపై ఉన్నత జిల్లా అధికారులు స్పందించి త్రిబుల్ ఐటీ కళాశాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల పై దృష్టి సారించి ఇలాంటి కార్యక్రమాలు మరోసారి పునారవతం కాకుండా చర్యలు తీసుకొని ఐఐటి కాలేజీలోని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని లేకపోతే త్రిబుల్ ఐటీ కళాశాల ఎదుట ధర్నా చేపడతామని ఆర్ ఎస్ యు నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అవినాష్,ఆర్ఎస్ఎస్ సభ్యులు రాహుల్,తెల్ల వర్షిత్, నితీష్, సుబ్రహ్మణ్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

### డెంగ్యూ కేసులు ప్రబలకుండా ముందు

# జాగ్రత్తలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశమునకు హాజరయ్యే అధికారులందరూ సమావేశమునకు సంబందించిన అన్ని రిపోర్ట్స్ లతో హాజరు కావాలని ఆదేశించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పట్టణ మరియు ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న సిబ్బంది అందరు డెంగ్యూ వ్యాధి హాట్ స్పాట్ లను గుర్తించి వెంటనే ఇతర లైన్ డిపార్ట్మెంట్ వారి సమన్వయముతో సకాలములో మాస్ రక్త పరీక్ష నమూనాలను సేకరించి వెంటనే పరీక్షలకు పంపి, పరిసరాలలో ఎక్కడ నీటినిల్వలు లేకుండా అన్ని గృహములను సందర్శించాలని అన్నారు.అదేవిధముగా గ్రామము మరియు వర్డ్ లలో గల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పిల్లలకు డెంగ్యూ పై నివారణ సారైనా అవగాహనా కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆదేశిస్తూ మండలములలో ఉన్న అని పాఠశాలలో మండల విద్యాశాక అధికారి ద్వారా పిల్లలకు కీటక జనిత వ్యాధులపై ప్రతి రోజు అవగాహన కల్పించాలని ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాల ల మరియు వసతి గృహములలో నీటి ట్యాంక్ లను ప్రణాళిక ప్రకారం శుభ్రపరచాలని తెలిపారు.ఒంగోలు మరియు ప్రకాశం జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్ మరియు ఆరోగ్య అధికారిని ఆదేశిస్తూ వారిపరిధిలోని అన్ని వార్డులలో ఫెవర్ సర్వేలను నిర్వహించాలని అవసరమైన చోట ఫాగింగ్ యంత్రము ద్వారా యాంటీ లార్వాల్ మెజర్స్ చేపట్టాలని అన్నారు. ఒంగోలు మునిసిపాలిటీలో ఉన్న రెండు ఫాగింగ్ యంత్రములలో ఒకటి మాత్రమే పనిచేస్తుందని ఆరోగ్య అధికారి తెలుపగా వెంటనే ఫాగింగ్ యంత్రాన్ని రిపేరు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. అందరూ కమిషనర్లు, వైద్య అధికారులు, విద్యాశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది,డిడి. సోషల్ వెల్ఫేర్, సమన్వయముతో డెంగ్యూ నివారణ చేర్యాలను నివారించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు.సిబ్బంది అందరు అత్యవసర పరిస్థితులలో ఎల్లా వేళల అందుబాటులో ఉండి విధులకు హాజరవ్వాలని తెలిపారు.జిల్లా స్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు అందరు ప్రత్యక్షముగా క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని ఆదేశించారు.

## టీఆర్ఆర్ లో చేరే ప్రతి విద్యార్థికి 2000 రూపాయల ఫీజు ఉచితం



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని మౌలిక వసతులు, అనుభవం గల అధ్యాపక బృందం, విశాలమైన క్రీడామైదానం, హాస్టల్ వసతితో పాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే విభిన్న కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు తెలియజేశారు. కావున ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు అందరూ టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓ. వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజగోపాల్, సుబ్బారావు తదితరులున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు

# జీతాలు పెంచాలి

కార్మికులకు సమ్మె చేసే హక్కు ఉండదని, తమ హక్కులు మొత్తం కూడా కోల్పోయి వీధిన పడే పరిస్థితి వస్తుందని అన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయించాలని ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నామన్నారు. అనంతరం గుడ్లూరు డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని, అంగన్వాడీలను ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, జూలై నెల నుండి అంగన్వాడీలకు ఆశాలకు జీతాలు పెంచాలని, ఎఫ్.ఆర్.ఎస్ యాప్ లన్ని రద్దుచేసి ఒకే యాప్ ప్రవేశపెట్టాలని, అంగన్వాడీలను బలోపేతం చేయడానికి, ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు కాన్వెంట్లకు పంపకుండా, అంగన్వాడీలోనే చేరే పద్ధతుల్లో జీవో విడుదల చేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. అంగనవాడి ఆందోళనకు సిపిఎం నాయకులు దామ కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, జి.స్టాలిన్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు షేక్.పద్మజ అంగనవాడి నాయకులు గీత, ఎస్.కె అమీర్ నిషా, రమాదేవి, మరియా, లలిత, చిలకల మీనా, చిన్నమ్మాయి, భారతి, మంతు తులసి, ఎస్.కె.కాజాబీ, జి.రాధమ్మ ఎం.దయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి తెక్వాండో పోటీలలో సెయింట్ ఆన్స్ విద్యార్థిని ప్రతిభ



**చీరాల, జూలై 10,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాల జి బి.టెక్ విద్యార్థిని భాను రేఖ, కళాశాల పేరు ప్రతిష్టలను జాతీ యస్థాయిలో మార్మోగేలా, జాతీ యస్థాయి తెక్వాండోపోటీలలో, కాంస్య పతకాన్ని సాధించటం గర్వంగా ఉందని, కళాశాల సెక్ర టరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు లు, సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో బి. టెక్ మూడో సంవత్సరం చదు వుతున్న విద్యార్థిని సందరబో యిన భాను రేఖ, జాతీయ స్థా యి తెక్వాండో పోటీలలో, కాం స్య పతకాన్ని సాధించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఇటీ వల సేలంలోని మహాత్మా గాంధి స్టేడియంలో జరిగిన, 3వ జాతీ య స్థాయి ఒపెన్ క్యైరుగి అండ్ పుమ్సు తెక్వాండో చాంఫియన్ షిప్ -2024 పోటీలలో, సీనియ ర్ ఫిమేల్ కేటగిరిలో, క్యైరుగి పో టీలలో కాంస్యపతకాన్ని సాధిం చినట్లు తెలిపారు. గతంలో జె.యన్.టి.యు(కె) కాకినాడ తరపున, అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ యునివర్సిటీ లో జరిగిన, అంతర్ విశ్వవిద్యా లయ తైక్వాండో పోటీలలో పా ల్గొందని తెలిపారు. పందరబో యిన భాను రేఖ జాతీయ స్థా యి తెక్వాండో పోటీలలో కాం స్య పతకాన్ని సాధించిన సంద ర్భంగా సైబర్ సెక్యూరిటీ విభా గాధిపతి డాక్టర్ యం. రమేష్, అక్రిడిటేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బా రావు, వివిధ విభాగా ధిపతులు, కళాశాల వ్యాయా మ ఉపాధ్యాయులు అన్నం శ్రీని వాసరావు, అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యా ర్థులు అభినందనలు తెలియ జేశారు.

## హాస్టల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత





**పెన్ పవర్ ,కంభం జులై 10**

కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ చేగిరెడ్డి ఓబుల రెడ్డి సహకారంతో బుధవారం సాయంత్రం కంభం వెనుకబడిన తరగతుల బాలికల వసతీ గృహం నందు విద్యార్థినులకు వివిధ రకాల వస్తువులను పంపిణీ చేశారు. పరీక్ష అట్టలు పిన్ మెషిన్ లు ఫెవిస్టిక్ పెన్నులు, పెన్సిల్లు ఎరైజర్ లు, తదితర వస్తువులను, చేగిరెడ్డి ఓబుల రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వసతి గృహ విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బైసాని వెంకట రామకృష్ణ, జోన్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ క్లబ్ కార్యదర్శి పేర్లి గుండయ్య పాస్ట్ ప్రెసిడెంట్ మొగల్ మహబూబ్ బేగ్, సేవా కార్యక్రమాల చైర్మన్ సయ్యద్ జాకీర్ హాస్టల్ సంరక్షకురాలు పార్వతీ బాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కనీసవేతనాలు అమలుచేయాలి

-కార్మికహక్కులు హరిస్తే పోరాటంతప్పదు. -సీఐటీయూ






**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 10**

దేశవ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ కార్మికులహక్కులను హరించే లేబర్ యాక్టును రద్దుచేయాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంలో భట్టిప్రోలు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్న నిర్వహించి తాసిల్దార్ మునిలక్ష్మికి వినతిపత్రంఅందించారు.ఈ ధర్నాలో సీఐటీయూ భట్టిప్రోలు మండల అధ్యక్షు రాలు రమాదేవి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కార్మికులకు నష్టంచేసే లేబర్ కోడ్ లు అమలుచేయటానికి ఉత్తర్వులను జారీ చెయ్యటానికి సిద్ధపడుతున్నదన్నారు.లేబర్ కోడ్ లు అమలుజరిగితే నేడు ఉన్న చట్టాలు నిర్వీర్యమవుతాయన్నారు.సమ్మెలు చెయ్యటం కూడా సాధ్యంకాదని.పనివేళలు పెంచడం,ఉన్నహక్కులు తొలగించడం, జీతాలు పెంచకపోవడం,నిర్బంధాన్ని తీవ్రతరం చెయ్యడం యజమానులకు తేలిక అవుతుందన్నారు. కావున లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దుచేసి.ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణపథకం (నేషనల్ మోనిటైజేషన్ ఆఫ్ఫైపైన్)లను ఆపాలన్నారు. అంగన్వాడీ, ఆశా, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష, వెలుగు,మెప్మా, ఉపాధిహామి,మున్సిపాలిటీ,108,104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని రమాదేవి పేర్కొన్నారు.కనీస వేతనం రూ 26వేలు చెల్లించాలని.పెన్షన్ లాంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,కంటింజెంట్,గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని,ముఠా, భవన నిర్మాణం కార్మికుల భద్రతకు చట్టం చేయాలని, డ్రైవర్లకు ఉరితాడు లాంటి శిక్షలు విధించే నూతన న్యాయచట్టాలు అమలు ఆపివేయాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టాలిని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సీఐటీయూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భట్టిప్రోలు మండల నాయకులు గృహలక్ష్మి, సూర్యలక్ష్మి,వరలక్ష్మి చెల్లమ్మ,మమత, వాణి,రూపారాణి పంచాయతీ వర్కర్స్ యూనియన్ జయమ్మ, నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ,కౌలు రైతు సంఘం నాయకులు గోళ్ళ నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుల మనోజ్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## 13 నుండి శ్రీగిరిలో అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు..

**14 న హనుమద్ హోమం..**

**పూర్ణాహుతి వినోద్ కుమార్ చే భక్తి గీతాల ఆలాపన..**

**15 ఉదయం కేశవాచార్యులుచే సుందర కాండ పారాయణ..**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలను జూలై 13 నుండి 15 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు.13 వ తేదీ శనివారం ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం,భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ,సాయంత్రం అభయాంజనేయ స్వామి వారికె అర్చన, ఊంజల సేవ సందర్భంగా ,శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే భక్తి గీతాల ఆలాపన జరుగుతాయన్నారు.14 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమత్ హోమం,పూర్ణాహుతి నిర్వహిస్తారని తెలిపారు.15 వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రముఖ హనుమదుపాసకులు డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులుచే సుందర కాండ పారాయణ జరుగుతుందని,అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సనాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వహకులు తెలిపారు.



## డెంగి వ్యతిరేక మాస ఉత్సవాలు





**పొన్నలూరు పెన్ పవర్ జులై 10**

మండలంలో డెంగి వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతున్నాయి అని ప్రాధమిక ఆరోగ్య అధికారి రవి కిరణ్ అన్నారు.. డయేరియా కు సంబంధించి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరుగుతున్నాయనీ ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నలూరు గ్రామంలో ఆశ్రమ పాఠశాల పిల్లలతో ర్యాలీ కార్యక్రమం, మరియు డెంగు- ముందు జాగ్రత్త చర్యలు అవగాహన గురించి డాక్టర్ రవికిరణ్ గారు తెలియజేశారు. దోమలు ఇంటి పరిసరాల్లో ఉన్నటువంటి తొట్లు, రోళ్ళు, వాడి పడేసిన కొబ్బరి బోండాలు, వాడకుండా ఉన్న టైర్లు నీరు నిలువు ఉండి , దోమ గుడ్డు పెట్టి లార్వాగా మారి తర్వాత పెద్ద దోమగా మారుతుంది. ఇవి డెంగు దోమలయ్యే అవకాశం ఉంది.వీటిని మనం నిర్మూలించడం కోసం వారానికోసారి శుభ్రం చేసుకోవాలి. అందుకని మనమందరం కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు పుట్టకూడదు,దోమల కుట్టకూడదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనె నినాదంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు.వ్యక్తిగత పరిశుభ్రత- పరిశు భ్రమైన నీరు పరిశుభ్రమైన ఆహారం వల్ల డయేరియా ను అదుపులో ఉంచొచ్చని , పసిపిల్లల్లో ఈ లక్షణాలు రాకుండా తల్లులకు అవగాహన కల్పించడం ద్వారా సాధ్యమవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ కృష్ణ చైతన్య, భాస్కర్, సురేష్ బాబు, శ్రీనివాసరావు, జ్యోతి, సుజాత, హరిత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో భారత్ పెట్రోల్ బంకును ప్రారంభించిన మాగుంట రాఘవరెడ్డి





**పొదిలి, పెన్ పవర్ జూలై 10**

పొదిలి పట్టణంలో ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకును ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి బుధవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో రాఘవరెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ అమృత ఏజెన్సీస్ అధినేత, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాకినేని అమర సింహం, సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, సూ రెడ్డి శ్రీనివాసరెడ్డి, పువ్వాడ నారాయణ, రావిపాటి అశోక్, ఎస్ కోటేశ్వరరావు, డి వెంకట్రావు, బయ్యపనేని శ్రీనివాసరావు, సంధ్యారాణి, కోమటినేని అపర్ణ, పందిటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి

### ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్




**పొదిలి, పెన్ పవర్ జూలై 10**

ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని వెంటనే యాజమాన్యం పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా బుధవారం నాడు పొదిలిలోని ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది ఈ సందర్భంగా సమావేశానికి అధ్యక్షత వహించిన దివాకర్ మాట్లాడుతూ పొదిలి ఆర్టీసీ డిపోలోని కార్మికుల సమస్యల్ని ప్రస్తావించారు ముఖ్యంగా డ్యూటీ చార్ట్ లు వేయడంలో, లీవ్ పొజిషన్లు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా యాజమాన్యం తమ అలసత్వాన్ని విడనాడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని దివాకర్ కోరారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కొండలరావు, ఓబులేష్, ట్రాఫిక్ అండ్ గ్యారేజీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రమంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలసిన మర్రిపూడి మండల దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్ జూలై 10**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని బుధవారం నాడు మర్రిపూడి మండల తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అమరావతి లోని మంత్రి ఛాంబర్ లో కలసిన దేశం పార్టీ నాయకులు మంత్రి బాల వీరాంజనేయ స్వామిని సెలవులతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు మంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలసిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు గురిజాల నాగయ్య, తెలుగుదేశం నాయకులు జి ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన ఇంటూరి శ్రీహరి

**కావలి పెన్ పవర్ జూలై 10**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రులుఆనం రామనారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి మెంబర్ ఇంటూరి శ్రీహరి అనంతరం శ్రీహరి మాట్లాడుతూ, మంత్రి ఆనం ను కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.



## భారత స్కౌట్స్ -గైడ్స్ రీజియన్ పరిధి బాల మహోత్సవంలో పాల్గొన్న హై వెండ్ విద్యార్థులు

### హై వెండ్ విద్యార్థులను అభినందించిన క్యాంపు ఎల్ ఓ సి. డి ఆర్ కె శర్మ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 10**

దక్షిణ మధ్య రైల్వే భారత స్కౌట్స్ -గైడ్స్ రీజియన్ పరిధిలో కబ్స్, బుల్ బుల్స్ బాల మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బాపట్ల జిల్లా కర్లపాలెం హై వెండ్ హైస్కూల్ విద్యార్థులు ( కబ్స్ ) పాల్గొనడం అభినందనీయమని దక్షిణ మధ్య రైల్వే స్టేట్ కమీషనర్ క్యాంపు ఎల్ ఓ సి డి.ఆర్.కె శర్మ అన్నారు.భారత స్కౌట్స్ - గైడ్స్ దక్షిణాది రాష్ట్రాలకు ప్రాంతీయ స్థాయిలో స్కౌట్స్ - గైడ్స్ విద్యార్థుల కోసం జులై 3 నుంచి 7 వరకు సికింద్రాబాద్ లోని లాలా గూడా రైల్వే మిక్సెడ్ హైస్కూల్ లో నిర్వహించిన బాలల మహోత్సవం లో ఆంధ్రప్రదేశ్ తరపున హై వెండ్ విద్యార్థులు పాల్గొన్న పలు కార్యక్రమాలలో ప్రతిభ కనబరచినందుకు డి ఆర్ కె శర్మ ప్రశంసా పత్రాలను మెరిట్ సర్టిఫికెట్ లను అందజేసి అభినందించారు. హై వెండ్ స్కౌట్ - గైడ్స్ విద్యార్థులు ( కబ్స్ ) ఎస్.పవన్ కుమార్ రెడ్డి, ఎం.హావీష్ ,కె.షణ్ముఖరెడ్డి ,జి.మహేష్ సాయి ,టి.విజయ్ నిస్సి ,వి.మహేంద్రారెడ్డి ,కె.ఉమానాగ చైతన్య ,శివ గోపి రాజులు బాల



మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగించుకొని బుధవారం పాఠశాలకు వచ్చిన తరువాత అభినందన సభ ఏర్పాటు చేసి




ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎంఎం కోచ్ ఏ కె రావత్ ,రైల్వే డివిజనల్ మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ,రాష్ట్ర చీఫ్ కమిషనర్ పి.కిషోర్ బాబు ,కేరళకు చెందిన బి.ప్రియ ,చైర్మన్ పి.ఉదయచంద్రరారావు, ఎం డి బొడ్డు సాయి మహేంద్రబాబు ,డైరెక్టర్ పి.చాందిని ,అకడమిక్ ఇంచార్జి లక్ష్మీ ప్రసన్నలు విద్యార్థులను అభినందించారు.

## క్లాప్ మిత్రల 13 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### దర్శి, అధికారులకు సిఐటియు నిరసన, వినతి



**దర్శి, పెన్ పవర్ జూలై 10:**

దరిశి మండలంలోని గ్రామాలలో పారిశుధ్య కార్మికులుగా (క్లాప్ మిత్రలకు) పెండింగ్ వేతనాలు 13 నెలలవి ఇవ్వాలని దరిశి ఎండిఓ ఆఫీసు వద్ద సిఐటియు అధ్వర్యంలో నిరసన తెలిపి ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డిలకు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ నిరసనకి యూనియన్ అధ్యక్ష , కార్యదర్శులు అలూరి ఇస్మాయిల్ , చవలం గంగయ్య నాయకత్వం వహించగా సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ మురికి కూపాలలో పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని , వారికి ఇచ్చే నెలకు 6 వేల రూపాయలు కూడా 13 నెలల నుంచి ఇవ్వక పోతే ఎలా జీవిస్తారని , ఎలా పనులు చేస్తారని , పెండింగ్ వేతనాలు పూర్తిగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని , చెత్త తోలే రిక్షాలు రిపేరు చేయించాలని , రక్షణ పరికరాలు అంధించాలని , అనేక చిన్న , చిన్న కారణాలతో తూర్పు వీరాయపాలెం, బండి వెలిగండ్ల గ్రామాలలో తొలగించిన కార్మికులను విధుల లోకి తీసుకోవాలని వేతనాలు నెల, నెల ఇచ్చేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎంపీడీవో, మండల జి ఓ ఆర్ డి గుత్త శోభనబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే జీతాలు పూర్తిగా చెల్లిస్తామని, పారిశుధ్య పనులు సక్రమంగా చేయాలని పంచాయితీ కార్యదర్శులకు అదేశాలు ఇస్తామని తెలిపారు. ఈ నిరసనలో కార్మికులు రాచపూడి ఎజ్జెర్ , గుంటు బాల గురవయ్య, ఎస్తేరమ్మ ,గుంటూరి వెంకటయ్య, రాపూరి జాన్ , ఆనంధరావు , పారి ఇసాక్ ,యరగుంట్ల దావీద్ పాల్గొన్నారు.

## కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలి

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 10**

దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే గా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అందులో భాగంగా పెద్ద దోర్నాల పట్టణంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానలైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, అంగన్వాడి, ఆశ, వివో ఏ, మధ్యాహ్నం భోజన పథకం వంటి ప్రభుత్వ స్కీములోని స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులుకా గుర్తించాలని, పెన్షన్, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఒప్పందాలు , జీవోలు జీవోలు అమలు చేయాలని , సమ్మె సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,కంటింజెంట్, పార్ట్ టైం, గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు. ఆటో ,ముఠా, భవన కార్మికులకు సమగ్ర



చట్టం చేసి అమలు చేయాలని, మధ్యాహ్న భోజన పథకం వివో ఏ వంటి కార్మికులను తొలగించరాదని,తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ పంచాయతీ రంగాల్లో కార్మికులను రెగ్యులర్ చేయాలని పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై సుబ్బమ్మ,, ఎస్.కె ముంతాజ్, వెంకటలక్ష్మి, వెంకటరత్నం, నాగేంద్ర, మల్లీశ్వరి, మరియమ్మ ,సత్తి బాయి, అలివేలు, బాలాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో స్టూడెంట్ కిట్లు పంపిణీ






**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 10**

భట్టిప్రోలు మండల స్థాయిలో స్టూడెంట్స్ కిట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. భట్టిప్రోలు జిల్లా ప్రజా పరిషత్ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ ముఖ్యఅతిథిగా విచ్చేయగా మరొక ముఖ్య అతిథిగా భ ట్టిపోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు విచ్చేశారు.ప్రత్యేక అతిథిగా జడ్పీహెచ్ఎస్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ అనగాని ఏడుకొండలు, పాఠశాల అభివృద్ధి కమిటీ మెంబర్ దీపాల శివప్రసాద్ విచ్చేసి వారి సందేశం ఇచ్చారు. ఆత్మీయ అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్,ఎన్ దేవరాజ్ లు,భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, పెదపులివర్రు ప్రధానోపాధ్యాయులు ఎస్ కె మహబూబ్ సుభాని,సూరేపల్లి హెచ్ఎం శ్రీనివాస శర్మ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ఐలవరం గ్రామ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.గతంలో టెక్స్ట్ బుక్స్, వ్రాత పుస్తకాలు తదితరాలు సొంత ఖర్చు వెచ్చించి, సరిగ్గా వసతులు లేకవిద్యార్థులు ఇబ్బంది పడే వారని, ప్రస్తుత ప్రభుత్వ కార్పోరేట్ విద్యార్థులతో దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వసతులు కల్పిస్తున్నారని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగించుకోవాలని వక్తలు కోరారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థు లందరికీ స్టూడెంట్స్ కిట్లను పంపిణీ చేశారు.

## భ్రూణహత్యలు నివారించాలి

**కావలి పెన్ పవర్ జూలై 10**

కావలి పట్టణంలో డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సహకారంతో కావలి రాజీవ్ నగర్ పి.హెచ్. సి లో బుధవారం గర్భవతులకు ,బాలింతలకు డాక్టర్ ద్వారకానాథ్ చౌదరి,గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ద్వారకానాథ్ చౌదరి,డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ,క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, మాతృమరణాలు,శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని,భ్రూణహత్యలు నివారించాలని, గర్భవతులకు అనేక వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి , డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త




మాలకొండారెడ్డి , కమ్యూనిటి ఆర్గనైజర్ సునీత, ఎ.యన్.యం లు , ఆషావర్కర్లు , గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పొలిక్ సిరప్‌లు . కాల్సియం,విటమిన్ టాబ్లెట్స్ పంపిణీచేశారు.

## మక్కెన హరిబాబు ఉత్తర క్రియలకు హాజరైన వారి మిత్రబృందం



**కావలి పెన్ పవర్ జూలై 10**

కావలి పట్టణంలో స్థానిక వైకుంఠపురం తెలుగుదేశం పార్టీ నాయకులు మక్కెన హరిబాబు ఇటీవల మృతి చెందడం తెలిసినదే. అయితే బుధవారం వారి ఉత్తర క్రియలకు వారి మిత్ర బృందం హాజరై మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సౌమ్యుడు మంచి మనసుతో స్నేహితులతో సరదాగా గడుపుతూ తమ స్నేహితుల యొక్క అవసరతలు తెలుసుకొని సహాయ సహకారాలు అందించే మంచి మిత్రుని కోల్పోవడం చాలా బాధాకరమని వారు తమ మనోవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ లో ఉత్సాహంగా తిరుగుతూ ప్రజలకు కావలసిన అవసరతలు తీరుస్తూ, ప్రజల మన్ననలు పొందిన మంచి వ్యక్తి కోల్పోవడం చాలా బాధాకరమని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రబృందం సురేఖ గ్రాఫిక్స్ అధినేత సాయి కిషోర్, గొట్టిపాటి మురళి, సంతోష్, శ్రీనివాసులు, మక్కెన శ్రీనివాసులు, జె బి కళాశాల పిడి ప్రసాద్రెడ్డి అనుములశెట్టి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఆర్డీవో కి సిబ్బందికి సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన శాసనసభ్యులు కావ్య



**కావలి, పెన్ పవర్ జూలై 10**

కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వీకే శీనా నాయక్ జన్మదిన సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బుధవారం ఆర్డిఓ చాంబర్ కు వెళ్లి ఆర్డిఓకి ఆశ్చర్యాన్ని కలిగించే రీతిగా పుష్పగుచ్చానిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసిపంచి పెట్టడం జరిగింది. ఆర్డిఓ జన్మదినానికి కావలి శాసనసభ్యులు స్వయంగా వచ్చి జన్మదిన వేడుకలు నిర్వహించడంతో ఆర్డీవో ఎంతో సంతోషం వ్యక్తపరిచారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇలాంటి కార్యక్రమం ఎప్పుడు కూడా జరగలేదని కావలి పట్టణంలో అక్కడక్కడ చర్చించుకోవడం చర్చినిఅంశంగా మారింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అలేఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారామయ్య మరణం బాధాకరం - ఎమ్మెల్యే తాటిపర్తి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జులై 10**

పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు, వైస్ ఎంపీపీ భర్త పరుచూరి సీతారామయ్య,47 సంవత్సరాలు బుధవారం 11 ఉదయం గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న ఒంగోలు నుండి బయలుదేరి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన పార్దివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వైయస్సార్ పార్టీలో పరుచూరి సీతారామయ్య ఎంతో చురుకుగా పనిచేసే వారని ఆయన మరణం తీరని లోటన్నారు. దోర్నాల మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సీతారామయ్య పార్దివదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేజర్ సర్పంచి చిత్తూరి హారిక వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి.మాజీ ఉపాధ్యక్షులు యక్కంటీ వెంకటేశ్వర రెడ్డి. ఉపసర్పంచి దూదేకుల రసూల్. మొద్దు తిరుపతిరావు. లాలూ నాయక్ .రావిక్రింది సుబ్బారావు. వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం..

## రక్త దానం చేసిన హాస్పిటల్ సిబ్బంది







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని డాక్టర్ చాపల వంశీకృష్ణ ప్రారంభించారు.ముందుగా డాక్టర్ చాపల వంశీకృష్ణ చాపల శ్రీనివాస్లు రక్తదానం చేశారు.వీరితో పాటు హాస్పటల్ వైద్యులు సిబ్బంది రక్తదానం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ 15 ఏళ్లుగా తనను ఆదరించిన ఒంగోలు, ప్రకాశం జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.తన ఎదుగుదలకు ఎంతోమంది శ్రేయోభిలాషుల ప్రోత్సాహం ఎంతో ఉందని పేర్కొన్నారు.తనకు అండగా నిలిచిన వైద్య సిబ్బందికి ప్రత్యేకించి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వైద్య వృత్తితో పాటు సామాజిక సేవలు కూడా చేయటం,ప్రతివారం ఏదో ఒక ఊరిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లాంటివి సమాజానికి తన వంతు సేవను అందించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన కాన్ఫరెన్స్ హాలును ప్రారంభించారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఛైర్మెన్ మాంటిసోరి ప్రకాశ్ బాబు,డాక్టర్ సానాల ధీరజ్,డాక్టర్ జాస్మిన్,డాక్టర్ మౌనిక రెడ్డి,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ పల్లవ్,డాక్టర్ కుమార్ బాబు,డాక్టర్ సరయు, డాక్టర్ ఏడుకొండలు,ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు,దోస్తీ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ మహబూబ్ భాష, రెడ్ క్రాస్ ట్రెజరర్ రాఘవ, నరసింహారావు,మెడికల్ రిఫ్రిజిరేటర్ అసోసియేషన్ కృష్ణమోహన్,మోహన్,సురేంద్ర, రాజారాం,వెంకటేశ్వర్లు,తిమ్మరాజు లైన్స్ క్లబ్ ఒంగోలు విజన్ ఎస్ వెంకటేశ్వర్లు,శివ శంకర్,రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జులై 18 నుండి జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనా కార్యక్రమలు..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనా కార్యక్రము క్రింద జులై 18 నుండి ఆగస్టు 2 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమము సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమిమ్ అన్సరియా ఆధ్వర్యములో కన్వర్జన్సీ సమావేశము నిర్వహించారు. జిల్లా కుష్ఠు, టిబి. మరియు ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ కుష్ఠు వ్యాధికి సందంచిన లక్షణములను కార్యక్రమ వివరములను పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కార్యక్రమం కు సంబంధించిన గోడ పత్రికలను కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎ.తమీమ్ అన్సారీయా చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రములో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చెత్త వ్యర్థాలను రహదారుల పక్కన వేయవద్దు

## ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 10**

వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గృహాలు మరియు దుకాణాలవారు తమ ఇండ్లు, దుకాణాలలోనే చెత్త వ్యర్థాలను రహదారుల పక్కన, ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వేయరాదని ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు సూచించారు. మండల కేంద్రమైన గుడ్లూరులో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రోడ్డులో ఉన్న చెత్త వ్యర్థాలను బుధవారం పంచాయతీ సెక్రటరీ పరసు మహేష్, సర్పంచ్ పాలకుర్తి శంకర్ లు యుద్ధప్రాతిపదికన జేసీబీ సహాయంతో క్లీన్ చేయించారు. ఈ చెత్త క్లినింగ్ పనులను మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు దగ్గర ఉండి పర్యవేక్షణ చేశారు. ఈ రహదారి గుండా నిత్యం ఎస్.సీ కాలనీకి, ప్రభుత్వ వైద్యశాలకు, పశు వైద్యశాలకు ప్రజలు వెళుతూ ఉంటారు. సమీప గృహాల వారు తమ ఇండ్లు, దుకాణాలలోనే చెత్త వ్యర్థాలను ఇక్కడ వేయడం, కొందరు మల, మూత్ర విసర్జన చేస్తూ ఉండటంతో అటుగా నిత్యం ప్రయానించే ప్రజలు దుర్వాసనదాటికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ విషయం అదికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు హుటాహుటిన క్లియరెన్స్ పనులు చేపట్టి వ్యర్థాలను తొలగించి, జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సెక్రటరీ, సర్పంచ్ తో పాటు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాం

## తెలుగుదేశం యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి స్పష్టం





**పొదిలి, పెన్ పవర్ జూలై 10**

ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ముందు ఉంటామని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి స్పష్టం చేశారు బుధవారం నాడు ఆయన పొదిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలసి మాట్లాడారు ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తన తండ్రిపై ఎంతో నమ్మకం ఉంచి పార్లమెంటు సభ్యులుగా గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన చెప్పారు అలాగే తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులు లాంటివారని, కార్యకర్తలను ఎన్నడూ విస్మరించబోమని రాఘవరెడ్డి స్పష్టం చేశారు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేసిన రాఘవరెడ్డిని మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా తో పాటు పలువురు నాయకులు రాఘవరెడ్డిని శాలువలతో సత్కరించారు అలాగే పొదిలి ప్రాంతంలోని వివిధ సమస్యలను ముఖ్యంగా తాగునీటి సమస్యను పలువురు నాయకులు రాఘవరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తర క్రియలకు హాజరైన శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ జులై 10**

కావలి పట్టణం 31 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్యన హరిబాబు ఉత్తర క్రియలకు బుధవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటిగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. హరిబాబు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు ఉన్నతమైన ఆశయంతో రాణించాలి


## శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 10**

2024 ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన స్థానిక ఎంఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినీలకు శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి మెమొంటోలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు ఉన్నతమైన ఆశయంతో విద్యలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన షేక్ సమీరా, అంపాబత్తిని తేజస్విని, షేక్ అర్షియా, మిసాల సౌమ్య, బత్తుల లక్ష్మీ ప్రసన్న, వేశపోగు అనూష, సూరసాని మాధవిలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి వెంకటరెడ్డి, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న కొంపల్లి బుచ్చేశ్వరావు...







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

లిటిల్ చాంప్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా సుమారు 5 వేల మందికి పైగా విద్యార్థులకు, సమాజ సేవకులకు, ఉపాధ్యాయులకు, పురస్కారాలిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన బుచ్చేశ్వరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది.నలుగురు ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్న ఆయనకు ఆసియా వేదికగా కల్చరల్ యూనివర్సిటీ వారు బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందజేశారు.ఈ సందర్భంగా బుచ్చేస్వరావును పలువురు అభినందించారు.లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా జాతియ స్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడంలో బుచ్చేశ్వరావు చేసిన కృషి అభినందనీయం.కూచిపూడి భరతనాట్యం లాంటి రంగాల్లో చిన్నారులకు జాతీయస్థాయిలో పురస్కారాలు అందజేసి తనకంటూ ఒక విభిన్నమైన శైలిని ఏర్పరచుకొన్నారు.బుచ్చేస్వరావుకు డాక్టరేట్ రావటం పట్ల అభిమానులు,సాహిత్యాభిమానులు,సమాజ సేవకులు,జర్నలిస్టులు, పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొలకలూరి రవిబాబు, జర్నలిస్ట్ షేక్ నజీర్ అహ్మద్, ఎన్ హెచ్ ఆర్ వో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి నాగరాజు,ఎన్ హెచ్ ఆర్ వో జనరల్ సెక్రటరీ డాక్టర్ రామచంద్ర తదితరులు బుచ్చేస్వరావుకు డాక్టరేట్ లభించడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బుచ్చేస్వరావు మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ సేవా కార్యక్రమాల్లో ఎందరో తోడుగా నిలిచి తన ప్రోత్సహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు స్థానికంగానే అందుబాటులో కావాల్సినంత ఇసుక : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి 10**

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఇసుక విధానంతో ప్రజలందరికీ స్థానికంగానే కావాల్సినంత ఇసుక అందించే అవకాశం లభించిందని హర్షం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వైకాపా హయాంలో ట్రక్కుకు రూ.20 వేలు ఆ పైన కూడా పెట్టిన పరిస్థితుల నుంచి నామమాత్రపు ధరకే ఇసుక అందిస్తుండడం సామాన్య, మధ్యతరగతికి అతిపెద్ద ఊరటగా పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన పల్నాడు జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం ఆరు చోట్ల ఇసుక సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వాటి వివరాలు వెల్లడించారు. వైకుంఠపురం, కోనూరు, కొత్తపల్లి, మాదిపాడు, వినుకొండ, కొండమోడు స్టాక్ యార్డుల్లో సరఫరాకు నిల్వలు సిద్ధంగా ఉన్నాయన్నారు ప్రత్తిపాటి. ఇందుకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయించిన ధరలు మాత్రమే చెల్లించి కోటా మేరకు ఇసుక తీసుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. అయిదే ళ్ళగా జగన్‌రెడ్డి అమలు చేసిన దుర్మార్గపు విధానాలు రద్దు చేయడం ద్వారానే ఇది సాధ్యమైంద న్నారు. ఇకపై దళారీలకు వేల రూపాయలు కప్పం కట్టాల్సిన పనిలేదని, ఇసుక దొరుకుతుందో లేదో, ఇంటి పనులుకు ముందుకు సాగుతాయో లేదో అన్న భయాలు ఇక అవసరం లేదన్నారు ప్రత్తిపాటి. దీనిద్వారా భవననిర్మాణ కార్మికులు, ఆ రంగంపై ఆధారపడిన ఇతర విభాగాల వారు ఉపాధి, వ్యాపార అవకాశాల విషయంలో బెంగ పెట్టుకోవక్కర్లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇటువంటి కీలక నిర్ణయం తీసుకుని అందరికీ ఊరటనిచ్చిన ముఖ్య మంత్రికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు.



# యారావ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు






**పెన్ పవర్ పామూరు జూలై 10**

పట్టణానికి చెందిన టిడిపి నాయకులు యారావ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు స్థానిక చిల్డ్రన్స్ హోమ్ మరియు మదర్స నందు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అనాథ పిల్లలకు అల్పాహారం, మరియు భోజనం అందించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ముందుగా యాదవ శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలుచే మదర్సా నందు దువ్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడుగు శీను , వాయినేని రాఘవ, రసూల్ , సురేష్ , నర్సింగ్ సాంబయ్య, ఓగురి నరసింహారావు, రాఘవులు, నాగి వెంకటస్వామి , చిన్న హజరత్, కావిటి సుబ్బయ్య, అస్లీమ్, మెంట నరసింహారావు, ఖజా రహమతుల్లా , ముబీన మౌలాలి, గుత్తి రాజా, మితికల నారాయణ, యోబు, శేషం మోసే,బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుద్ధ్యం, పౌరసేవల్లో మాట రానివ్వొద్దు

## మున్సిపల్ కమిషనర్, అధికారులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం -మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జులై 10 :**

ప్రజలకు ముఖ్యమైన అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్యం సహా ఏ పౌరసేవల్లో లోటు రానివ్వొద్దని, ప్రభుత్వానికి మాట తేవొద్దని అధికారులకు స్పష్టం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. నిధుల విషయం ప్రభుత్వం చూసుకుంటుందని , సేవల విషయంలో క్షేత్రస్థాయి అధికారులు సమర్థంగా పనిచేయాలని ఆయన సూచించారు. మరీ ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా కొన్నిరోజులుగా కలవర పెడుతున్న డయేరియా వంటి నీటి ఆధారిత అనారోగ్యాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బుధవారం చిలకలూరిపేటలోని తన నివాసంలో మున్సిపల్ కమిషనర్, అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్య, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులతో పాటు డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు, తదితర అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. పట్టణంలో పనిచేయని వీధి దీపాలను గుర్తించి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల పట్టణ శివారు ప్రాంతాల్లో దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. రహదారుల వెంట పెద్ద మొత్తంలో వ్యర్థాలు వేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం కొత్తనీరు వచ్చే సమయం కావడం తో పాటు పరిసరాల శుభ్రంగా లేకపోతే రకరకాల అనారోగ్యాలు ప్రబలుతాయని, దోమల నియంత్ర ణ సరిగా లేకుంటే డెంగీ, విష జ్వరాలు వెంటాతాయని వాటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకో వాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు ప్రత్తిపాటి పుల్లారావు.

## పలువురు మంత్రులను కలిసిన పోతుల







**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్ర రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర గనులు శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ని మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత







**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

1973-74 పదవతరగతి కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు యధావిధిగా ప్రతి సంవత్సరం 10 వ తరగతి లో, ప్రధమం వచ్చినవారికి 10,000 ద్వితీయులుగా వచ్చిన బాల బాలికలకు రూ. 5000 ల చొప్పున ప్రోత్సహక బహుమతులు ప్రతి ఏడాది అందజేస్తున్నారు. దేన్లో భాగంగా ఈ ఏడాది కూడా 10వ తరగతిలో ప్రధమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు. వారి 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సంబరాల సందర్భంగా ఆ బహుమతులను అందజేశారు. గోల్డెన్ జూబ్లీ సంబరాలు ఓవిరోడ్డు లోని రవి గార్డెన్స్ లో ఘనంగా జరుపుకున్నారు. 10 వ తరగతి లోని ఉపాధ్యాయులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆనాటి చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకొని ఆహ్లాదకర వాతావరణం లో సంబరాలు జరుపుకొన్నారు. 50 సంవత్సరాల గుర్తుగా జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ మోహన్, ముచ్చెలి ఉమా, సంధాని బాషా,దోనవల్లి రమేష్,పాపూరి, శ్రీను, రామమూర్తి, శశిధర్, ఉప్పుటూరి. వరప్రసాద్, పువ్వాడి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత














**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

1973-74 పదవతరగతి కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు యధావిధిగా ప్రతి సంవత్సరం 10 వ తరగతి లో, ప్రధమం వచ్చినవారికి 10,000 ద్వితీయులుగా వచ్చిన బాల బాలికలకు రూ. 5000 ల చొప్పున ప్రోత్సహక బహుమతులు ప్రతి ఏడాది అందజేస్తున్నారు. దేన్లో భాగంగా ఈ ఏడాది కూడా 10వ తరగతిలో ప్రధమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు. వారి 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సంబరాల సందర్భంగా ఆ బహుమతులను అందజేశారు. గోల్డెన్ జూబ్లీ సంబరాలు ఓవిరోడ్డు లోని రవి గార్డెన్స్ లో ఘనంగా జరుపుకున్నారు. 10 వ తరగతి లోని ఉపాధ్యాయులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆనాటి చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకొని ఆహ్లాదకర వాతావరణం లో సంబరాలు జరుపుకొన్నారు. 50 సంవత్సరాల గుర్తుగా జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ మోహన్, ముచ్చెలి ఉమా, సంధాని బాషా,దోనవల్లి రమేష్,పాపూరి, శ్రీను, రామమూర్తి, శశిధర్, ఉప్పుటూరి. వరప్రసాద్, పువ్వాడి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కాకినాడలో నిర్వహించనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను దిగ్విజయం చేయాలి.**

**కొమరోలు మండలంలోని ఉపాధ్యాయులలో అధిక శాతం యుటిఎఫ్ సభ్యత్వం కలిగి ఉన్నవారు కావటం అభినందనీయం.**

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మేటి ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్.**




**కొమరోలు పెన్ పవర్ జూలై 10**

యుటిఎఫ్ బలోపేత్రానికి ఉపాధ్యాయులు కృషి చేస్తూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బాలయ్య వెంకట కృష్ణారెడ్డి కోరారు. యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలయ్య వెంకట కృష్ణారెడ్డి తో పాటు పలువురు నేతలు కొమరోలు మండలంలో పర్యటించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలంలోని అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూలు ను సందర్శించి యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు .ఆ సందర్భంగా ఆ పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ యుటిఎఫ్ సభ్యత్వము స్వీకరించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ, కొమరోలు మండలంలో గల ఉపాధ్యాయులలో అధిక శాతం మంది యూత్ సభ్యత్వం కలిగి ఉన్నారని అందువల్లనే కొమరోలు మండలంలో యుటిఎఫ్ బలోపేతంగా ఉన్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలలో నేటి సందర్భంగా వెలుగొందుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని వారు పేర్కొన్నారు. అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి యుటిఎఫ్ లో కీలక పాత్ర పోషిస్తూ ,సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారంటూ ఆయనను అభినందించారు. కాగా అల్లినగరం హైస్కూలను పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది జిల్లా స్థాయిలోనే మంచి గుర్తింపు పొందిన పాఠశాలగా పేరు ప్రఖ్యాతులు గడించేందుకు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి చేస్తున్న కృషి, పట్టుదల అభినందనీయమని వారు పేర్కొన్నారు. అల్లినగరం హైస్కూల్ను సందర్శించిన మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ మండల విద్యాశాఖ అధికారులు తో పాటు పలు అధికారులు ప్రజా ప్రతినిధులు పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి, విద్యాభివృద్ధి ,పాఠశాల ప్రాంగణ పచ్చదనాన్ని వాతావరణాన్ని చూసి ముగ్దులు అవుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల వాతావరణాన్ని ఊటీని తలపించే విధంగా తీర్చిదిద్దారని ఇది అందరికీ సాధ్యం కాదని కేవలం దాసరి గురుస్వామి లాంటి వాళ్ళు మాత్రమే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టగలరని అంటూ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని అభినందిస్తూ ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు ఎన్ వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి వెంకటేశ్వర రెడ్డి, ఎర్రిబోయిన వెంకటేశ్వర రెడ్డి తో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, సుజాత, కోటేశ్వరరావు ,ప్రకాష్ రావు, గురువయ్య, బాలాజీ రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి






**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 10**

అంగన్వాడీ,ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల నాయకురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వర్కర్ల గా, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ స్థాయిలో వీరిపై నాయకుల వేదింపులను ఆపాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్. సరస్వతి మాట్లాడుతూ నూతనంగా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఈ ప్రభుత్వాలు కార్మికులైన అంగన్వాడి, ఆశాల సమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జూలై నెలలో అంగన్వాడీ లకు వేతనాలు పెంచుతామని గజిట్ మినిట్స్ లో పొందుపరిచారు. ఈ ప్రభుత్వం ఎన్నికల్లో అంగన్వాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. పెరిగిన ధరలతో సతమతమవుతున్న అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలకు, వెంటనే జీతాలు పెంచాలని వారు అన్నారు. కేంద్రంలో స్వల్ప మెజారిటీతో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చి, కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను అమలు చేయటానికి చేసే ప్రయత్నాలను విరమించాలని, వెంటనే వాటిని రద్దు చేయాలని, లేకుంటే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని బిజెపి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం చేయడానికి, కేంద్ర బడ్జెట్లో 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామస్థాయిలో అంగన్వాడీల పై,ఆశా లపై వేధింపులు ప్రారంభమైనవి అని అధికారులు జోక్యం చేసుకొని విరమింప చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్ సరస్వతి మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాపులను రద్దుచేసి ఒకే యాప్ ఏర్పాటు చేయాలని, 5 సంవత్సరాల పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు వెళ్లకుండా అంగనవాడి స్కూల్ లోనే ఉండే విధంగా జీవోను విడుదల చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లగా మార్చాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు ఏ రాధ, ఏ అరుణ,జీ.జ్యోతి,ఎస్. సంపూర్ణ,కె. చెంచులక్ష్మి, డి. సుజాత,ఏ. పార్వతీ, శిరోమణి, సుమలత, ఆశావర్కర్లుఎల్. పద్మ, పి లక్ష్మీ రాజ్యం, రమాదేవి, వరలక్ష్మి, వై ఆశమ్మ దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా ఉంటా -ఎమ్మెల్యే ఇంటూరి

**ఈనెల 21న ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరికి అభినందన సభ**





**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు కోటా నరసింహం నగర ఆర్యవైశ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కోట నరసింహం కు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చిన తనను నేరుగా కలవచ్చునని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ 21వ తారీకు సాయంత్రం 5 గంటలకు శ్రీ వాసవి గ్రంథాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అభినందన సభ జరుగునని ఆర్యవైశ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, కోటా కిషోర్, చక్కా వెంకట కేశవరావు, తాతా లక్ష్మీనారాయణ ,మురారి శెట్టి వెంకటేష్, బీజాపూర్ శ్రీను, సీఎం శ్రీను, మున్నలూరు శ్రీహరి, గుర్రం అల్లూరయ్య, చీదెండ్ల శ్రీరామ్ మూర్తి, కంకణాల వెంకటేశ్వర్లు తదితరు ఆర్యవైశ్యులుపాల్గొన్నారు.

### దామచర్ల గెలుపుతో 9వ

## డివిజన్లో స్వీట్లు పంపిణీ..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,10**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గెలుపు సందర్భంగా తొమ్మిదవ లో డివిజన్లో బుధవారం నాడు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి చెందాలంటే ఒక దామచర్లకే సాధ్యమని రాబోయే రోజుల్లో ఒంగోలుని అభివృద్ధి బాటలో నడిపిస్తారని డివిజన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు భాస్కర్,తొమ్మిదవ డివిజన్ అధ్యక్షులు మునీంద్ర, బూత్ ఇంచార్జ్ మంద డేవిడ్, మన్నెపల్లి గోవిందా చారి, షేక్ వలి, శేఖర్, నర్సారెడ్డి,మరియు డివిజన్ నాయకులు సదాశివరావు, వెంకటేశ్వర్లు, గోపి, విజయ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 10**

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పెద్దలు పనికి పిల్లలు బడికి వెళ్లాలని, ఆడపిల్లల చదువు అవనికి వెలుగు అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మండల విద్యాశాఖాధికారి యువి నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనిలో "బడికి పోదాం రా " కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ చదువు వల్ల మనిషి విజ్ఞానాన్ని పెంచుతుందని తెలిపారు. 6నుంచి 14 ఏళ్ల లోపు వయసు గల బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. బడి మధ్యలో మానేసిన పిల్లలను తల్లిదండ్రులు చొరవ తీసుకుని తిరిగి బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బూట్లు అందించడంతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు పేర్కొన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపడాలంటే బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి నవ కుమార్, మోప్మా ఆర్ పి లు లీలావతి, ఎస్ కె మిస్కిన్, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శివసాయి విద్యార్థుల ప్రతిభ

**కందుకూరు పెన్ పవర్, జూలై 10**

గత వారం కందుకూరు పట్టణంలో ఎల్ఐసి కందుకూరు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీల కార్యక్రమంలో శ్రీ శివసాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గొప్ప ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో "వ్యాసరచన "విభాగంలో వైష్ణవి మొదటి బహుమతి సాధించింది. అదేవిధంగా "చిత్రలేఖనం" విభాగంలో శృతిహాసిని మొదటి బహుమతి సాధించింది. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శివరామయ్య బహుమతులు సాధించిన పిద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

